నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 24 జనవరి 2026 15 పేజీలు

# మంత్రి వర్యా..




# జరా మా మొర ఆలకించరూ..!




- ఒడ్డే లింగాపూర్ మినీ గురుకులంను అప్ గ్రేడ్ చేయాలి.
- పంతుళ్ళను పర్మినెంట్ చేయాలి.
- శాశ్వత భవనాలు నిర్మించాలి
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, అధ్యాపకుల,తల్లిదండ్రుల వినతి

సూర్య రాయికల్

జిల్లాలోనే అధికంగా ఆదివాసీ గిరిజనులు ఉన్నా,ఆదరణ కరువైంది.. ఇటు జగిత్యాల జిల్లా, అటు ఆదిలాబాద్ జిల్లాకు అనుసంధానంగా ఉన్న రాయికల్ మండలం లో ఆదివాసీ గిరిజనుల పిల్లల అవస్థలు అన్ని ఇన్ని కావు.వీరికి తోడు ఎస్సీ విద్యార్థులకు సైతం విద్యా కష్టాలు తప్పడం లేదు. నేతలు మారుతున్నా, నాయకులు మారుతున్నా మా తలరాతలు మారడం లేదని, ఏళ్ళు గడుస్తున్నా మా విద్యాలయాల తీరు మారడం లేదని,కూలడానికి సిద్ధంగా జగన్నాథ్ పూర్ ఆశ్రమ పాఠశాల,అప్ గ్రేడ్ కోసం ఒడ్డెలింగాపూర్ మినీ గురుకులం, స్వంత భవనం కోసం రాయికల్ ఎస్సీ వసతి గృహం, ఏళ్ళు గడుస్తున్నా చాలి చాలని వేతనాలతో పనిస్తున్న గురువులను పర్మినెంట్ చేయాలనీ,మంత్రి వర్యా.. మీరైనా జరా మా మొర ఆలకించరూ అంటూ..ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు,తల్లిదండ్రులు, గురువులు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ను ఆవేదన తో వేడుకుంటున్న వైనం ఇది.. 2లో

## కరీంనగర్ కార్పొరేషన్‌పై బీజేపీ కన్ను

- మేయర్ పీఠమే లక్ష్యం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య, కరీంనగర్ (వివరాలు లోపలి పేజీల్లో)

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అధికారులతో సమావేశం

సూర్య, రాజన్న సిరిసిల్ల (వివరాలు లోపలి పేజీల్లో)

## ఇద్దరు మిత్రుల వృత్తి చైన్ స్నాచింగే...

- నిందితుల వివరాలు వెల్లడించిన భూక్యా రామ్ రెడ్డి

సూర్య, సెంటినరీ కాలనీ (వివరాలు లోపలి పేజీల్లో)

## కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒక దొంగల ముఠాగా తయారయ్యాయి

- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సూర్య, కరీంనగర్ 2లో



## జగిత్యాలలో రాజకీయం అయోమయంగా ఉంది

- కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి పరిస్థితి దారుణం
- జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో తెలియదు
- మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటాం
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాలలో రాజకీయం అంతా అయోమయంగా ఉందని, ఎవరు ఏ పార్టీలో ఉన్నారో, ఏ పార్టీకి పని చేస్తున్నారో తెలియడం లేదని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి (మిగతా 2లో)



# మంత్రి వర్యా.. జరా మా మొర ఆలకించరూ..!

**సూర్య,రాయికల్**

**- ఆగమ్య గోచరంగా.. గిరిజన బిడ్డల చదువులు...**

గిరిజన బిడ్డలకు సరిపడా గురుకుల, ఆశ్రమ పాఠశాలలు లేక, గిరిపుత్రుల చదువులు ఆగమ్య గోచరంగా మారాయి.రాయికల్ పట్టణంతో పాటు, మారుమూల అటవీ గ్రామాలైన జగన్నాథ్ పూర్, బోర్నపల్లి,చింతలూరు,వడ్డె లింగాపూర్,ధావన్ పల్లి, కట్కాపూర్,వస్తాపూర్, కైరిగూడెం,తాట్లవాయి, ధర్మాజీపేట్,అల్య నాయక్ తండా,మంక్యా నాయక్ తండ,రాజనగర్ గ్రామాల్లో అధికంగా,ఇటిక్యాల గ్రామం లో అల్పంగా గిరిజన జనాభ కలదు.కానీ వీరి పిల్లలకు సరిపడా ఆశ్రమ,గిరిజన పాఠశాలలు లేవు.ఉన్నా అరకొర వసతులతో శిథిలావస్థలో ఉన్నాయి. మండలం లోని జగన్నాథ్ పూర్ గ్రామం లో గిరిజన ఆశ్రమ పాఠశాల శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉంది ఇట్టి పాఠశాలలో దాదాపు 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.అలాగే ఒడ్డె లింగాపూర్ గ్రామంలో బాలికల మినీ గురుకుల పాఠశాల ఉన్నది.దీనిలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఇక్కడ కేవలం 1నుండి 5వ తరగతి వరకు మాత్రమే తరగతులు నిర్వహణ చేయడంతో ఉన్నత చదువుల కోసం ఇతర



జిల్లాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది.ఇట్టి మినీ గురుకులంను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలనీ,తరగతుల నిర్మాణం కు సరిపడ స్థలం కూడా ఉందని మండల గిరిజన సంఘాల నాయకులు,ఆయా గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

**- ఏళ్ళు గడుస్తున్నా.. పర్మినెంట్ కాదాయే, భద్రత లేదాయే.**

రాయికల్ మండలం లో ఉన్న గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో ఏళ్ళ నుండి విద్యను బోధిస్తున్న గురువులను పర్మినెంట్ చేయకపోవడంతో వారికి ఉద్యోగ భద్రత కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొందరు ఇట్టి పాఠశాలల్లో సేవలు అందించి,చివరకు ఆర్థిక ఇబ్బందులతో తనువు చాలించిన వారు సైతం ఉన్నారు. ఒక్కొక్కరు దాదాపు 20 ఏళ్ల సీనియారిటీతో ఇట్టి పాఠశాలలో విద్యను బోధిస్తున్నారు కానీ వారికి నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడంతో రాష్ట్ర మంత్రి తమ బాధలను గుర్తించి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని వేడుకుంటున్నారు.

**- అద్దె భవనంలో అవస్థలు.. శాశ్వత భవనం ఏర్పాటు చేయాలి.**

రాయికల్ పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా 32 గ్రామాలలో ఎస్సి జనాభా అధికంగా ఉన్నప్పటికీ పట్టణంలో కేవలం ఒక్క వసతి గృహం మాత్రమే ఉంది.అది కాస్త ఏళ్ల నుండి అద్దె భవనాల్లో కొనసాగుతూ ఉంది.100 మంది సామర్థ్యంతో వసతి గృహం ఏర్పాటు చేసినప్పటికీ, సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇట్టి వసతి గృహం పట్ల ఆసక్తి చూపడం లేదు.ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి స్పందించి ఎస్సి విద్యార్థుల కోసం శాశ్వత వసతిగృహం నిర్మించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. రాయికల్ అతిపెద్ద మండలం నుండి మున్సిపల్ గా ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల, గురువుల సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యల పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జగిత్యాలలో రాజకీయం అయోమయంగా ఉంది

(మొదటి పేజి తరువాయి)

ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని పిఎంఆర్ గ్రాండ్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్? సంజయ్?కుమార్?, ఎమ్మెల్సీ రమణ ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కావటంలేదన్నారు. జీవన్ రెడ్డి నాకు తండ్రితో సమానం జీవన్ రెడ్డి ని కలిసి ఓదార్చాలని ఉంది కానీ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి కలవలేకపోతున్నానని ఆయనపై కాంగ్రెస్? పార్టీ ఇలా ప్రవర్తించడం మానసిక క్షోభ కి గురి చేయడం పార్టీ కి మంచిది కాదన్నారు. కేటీఆర్? డ్రగ్స్ తీసుకుంటాడు ఆయన మీద కేసులు పెట్టాలని, కల్వకుంట్ల కుటుంబం డ్రగ్స్ లో డబ్బులు సంపాదించారని అర్వింద్? ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడు కానీ టీడీపీ గురించి మాట్లాడం ఏంటని? సీఎం సైతం ఏ పార్టీలో ఉన్నాడో నాకు అర్థం కావడం లేదు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని,ఈ విషయం కేసిఆర్ కూతురు కవిత కూడా ఆరోపించిందని అందులో తాను కూడా బాధితుడినే అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి డబ్బులకు అమ్ముడు పోకుండా కేసు ధర్యాప్తు చేపించాలన్నారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ గల్లంతు కాబోతు ందని ఆ పార్టీకి ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో నిలపడానికి అభ్యర్థులు కూడా కరువయ్యారన్నారు. ఈ పరిస్థితి బీజేపీకి కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు అందరూ సమిష్టితో కృషి చేస్తే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి, ధర్మపురి మున్సిపల్ ఇంచార్జ్ బల్మూరు వనిత,జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, వడ్డేపల్లి శ్రీనివాస్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు, డా. రఘు,కన్నం అంజన్న, పిల్లి శ్రీనివాస్ జిల్లా మండల పదాధికారులు ముఖ్యనాయకులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక దొంగల ముఠాగా తయారయ్యాయి

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక దొంగల ముఠాగా తయారయ్యాయని.. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ నగరంలోని 28వ డివిజన్లో స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్ర తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్ర తిరుపతిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డివిజన్ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు డివిజన్ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ... రాబోవు నగర పాలక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు. శుక్రవారం రోజున వసంత పంచమి పురస్కరించుకొని



మొట్టమొదటిసారిగా ఈ 28వ డివిజన్లోనే ప్రచారాన్ని ప్రారంభించామని మీ ఆశీర్వాదం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల అప్పుడే వచ్చే పార్టీలు ఏవో ప్రజల మధ్యలో ఉండే పార్టీ ఏదో ప్రజలు గుర్తెరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నగరానికి ఒక్క రూపాయి కూడా నిధులు తేలేదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కరీంనగర్లో ఇప్పటివరకు ఎవరు అభివృద్ధి చేయలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నిధులతో నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ గుడ్డి దీపంగా మారిందన్నారు. కేబుల్ బ్రిడ్జి పైన లైట్లు వెలగడం లేదని.. ఒకప్పుడు జిగేలుమన్న కేబుల్ బ్రిడ్జి ఇప్పుడు వెలవెల పోతుందన్నారు. అభివృద్ధి చేసే వారిని మర్చిపోకుండా బిఆర్ఎస్ పార్టీకి ఓటేయాలని ప్రజలను కోరారు. మూడేళ్లు ఓపికతో ఉండాలని.. రాబోయేది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.. స్థానిక బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అభ్యర్థి కుర్ర తిరుపతి,బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు సరిత–అశోక్, నాయకులు పెద్ది చంద్రమౌళి, మనోహర్, పసుల చరణ్, బెజగం మధు, మంచాల రవి, రవీందర్ ,పసుల యాదగిరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

**- సామూహిక అక్షరాభ్యాసం**



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయస్వామి జ్ఞాన సరస్వతి దేవాలయంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను వేద పండితులైన అర్చక స్వాములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి దేవికి ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలేష్, కుర్చీ ప్రదీప్ కిరణ్ కుమార్, లలిత్ కుమార్ లు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అమ్మవారి దీవెనలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో వందలాది మంది భక్తులు తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వసంత పంచమి వేడుకలకు దేవాలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లను చేశారు.

# 'ఖని' లో మినీ మేడారంగా సమ్మక్క-సారలమ్మ జాతర

**- జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణ శివారులోని పవిత్ర గోదావరి నది ఒడ్డున మినీ మేడారంగా జరగబోయే సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి వనదేవతల జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మీడియాతో మాట్లాడుతూ జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క–సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను తమ అధికార యంత్రాంగం చేపట్టినట్లు వివరించారు. ఇక్కడ జరిగే జాతరకు 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని వారికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.సింగరేణి సంస్థ దాదాపు రూ.8 కోట్లు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని, మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో రూ.2 కోట్ల జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని చెప్పారు. జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టీపీసీ మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది తో అవసరమైన మందుల తో పాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గజ ఈత గాళ్లను అందుబాటులో ఉన్నారని చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందని, ఇందుకుగాను జాతరకు వచ్చే భక్తుల కోసం సకల



ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం శెట్టి ఫెర్టిలైజర్ సిటీ లోని జెడ్పీ స్కూల్ ను పరిశీలించి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ముందుగా పాలకుర్తి మండలం ఈసాలతక్కల్లపల్లి లోని సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమా ల్లో సింగరేణి ఆర్జీ–1 జిఎం డి.లలిత్ కుమార్ తో పాటు పలువురు అధికారులు, జాతర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు

**- సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. రూ. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు బోనస్, అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటల కొనుగోలు చేస్తున్నదని వెల్లడించారు. వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీ పై వివిధ యంత్రాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఆయా పరికరాలు, సబ్సిడీపై విస్తృత ప్రచారం చేయాలని, ఆయా యంత్రాల కోసం జిల్లాలోని అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్, ల్యాప్ టాప్లు,




ట్యాబ్, స్మార్ట్ ఫోన్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేస్తున్నదని వివరించారు. దివ్యాంగులకు హక్కుగా అన్ని పథకాలు అందించాలని సూచించారు.

**- వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు యంత్రాలు**

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలు పంపిణీ చేస్తున్నదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆధునీకరణకు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని, సాగును ఇంకా లాభసాటిగా చేయవచ్చని పేర్కొన్నారు. చాలా ఏండ్ల పాటు ఒకటే పంట సాగు చేస్తే నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ప్రకృతి విపత్తు ఏమీ వచ్చినా ఎక్కువగా నష్టపోయేది రైతులేనని స్పష్టం చేశారు. అన్ని కాలాలకు అనుకూలంగా ఉండేనని, దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు. దివ్యాంగురాలు ఐరా సింఘాల్ యూపీఎస్సీ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**- పంపిణీ చేసిన, సబ్సిడీ పరికరాలు**

బ్యాటరీ ఫుట్ మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, పవర్ నాప్ సాక్ స్ప్రేయర్స్, రోటివేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హారో, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, రోటోపడ్లర్స్, బండ్ ఫార్మర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టెల్లర్, స్ట్రా బ్యాలర్ కలిపి 2368 పరికరాలకు మొత్తం రూ. కోటి 84 లక్షల సబ్సిడీ వచ్చిందని అధికారులు వెల్లడించారు. వీటిలో 75 మంది రైతులు వివిధ పరికరాల కోసం డీడీలు చెల్లించగా, 16 మంది రైతులకు పరికరాలు పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. దివ్యాంగులకు స్కూటీ రెట్రోఫిటెడ్ 20, ల్యాప్ టాప్ లు 3,ట్యాబ్ 1, స్మార్ట్ ఫోన్ 1 పంపిణీ చేశామని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

**- ఎస్పీ మహేష్ బి గీతే**

**సూర్య, వేములవాడ**




రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం 7 గంటలకు చెక్కపల్లి చౌరస్తా నుండి బలనగర్ కోర్టు గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్న 2 కె రన్ లో ప్రజలు,యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ వేంకటేశ్వర్లు, ఆర్ రమేష్, సురేష్, ట్రాఫిక్ ఆర్ ఎఎస్సై రాజు పాల్గొన్నారు.

## వివేకానంద విధ్యానికేతన్‌లో వసంత పంచమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల అశోక్ నగర్ లోని వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం వేదపండితులచే ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు చిన్నారులను పలక,బలపం,పూల మాలలతో అలంకరించి ఓం సరస్వతి యే నమః మంత్రోచ్చారణతో,అమ్మ వారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ విద్యార్థులకు ఉండాలని నూతన విద్యార్థులకు అక్షర భ్యాసం పండితులచే నిర్వహించడం జరిగింది. చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు,మహేందర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు

**సూర్య, వేములవాడ**



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించారని అన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**- నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌లో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నాయకులు ప్రజాప్రతి నిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ...భారతదేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రమే జీవిత లక్ష్యంగా మార్చుకొని జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన గొప్ప చిరస్మరణీయుడు నేతాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కరువారి శంకర్,నవీన్, పిట్ల శ్రీమతి నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్,పిట్ల బాబు, మిను బండ రమేష్‌లతో పాటు నాయకులు ముదిరాజ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ప్రిన్సిపాల్ సిహెచ్. భార్గవిదేవి**

**సూర్య రుద్రంగి**



విద్యార్థులపై తల్లిదండ్రులు ఇంటి వద్ద వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి కళాశాలలో చదివి గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులయిన లింగంపెల్లి రవి, తర్రె సంగీత, ఆకుల నవీన్, కట్కూరి రంజిత్, కాదాసు నర్మద, నీరజలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, క్రమశిక్షణ పట్ల ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధికి ఆర్థికసాయం చేసిన దాతాలు ఎర్రం గంగ నర్సయ్య, నేవూరి చంద్రయ్య, కొమిరె శంకర్ లను ఉపాధ్యాయులతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఆఫీసు సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కందికట్కూరు పాఠశాల వార్షిక తనిఖీ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను జిల్లా ప్యానెల్ టీం చైర్మన్ మల్లారెడ్డిపేట ప్రధానోపాధ్యాయులు నర్సింగారావు వార్షిక తనిఖీ శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సిసిఇ మార్కులను, సిలబస్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్, రిజిస్టర్‌లను, యూనిఫామ్స్‌లను తనిఖీ చేశారు. తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధనతీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన మెనూ తీరుపై తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణపట్ల టీం చైర్మన్, సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ టీం సభ్యులు, ఎంఇఓ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతిదేవి ఆశీస్సులు ఎల్లవేళలా విద్యార్థులపై ఉండాలని పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సరస్వతిదేవి ఆశీస్సులతో భవిష్యత్తులో విద్యార్థులు మంచి ప్రయోజకులుగా కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో వసంతపంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ముఖ్యంగా సరస్వతి మాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల సమీపంలోని నూక పల్లిలోనీ సరస్వతి ఆలయంలో అమ్మవారికి చిన్నారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మాకు మంచి చదువులు ఆబ్బెలా దీవించాలని పుస్తకాలు పెట్టి మొక్కుకున్నారు. పొలాస లలితమాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు. లలితసాహస్ర నామ పారాయణం చేసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారూ. శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో వసంత పంచమినీ పురస్కరించుకొని శ్రీ సూర్య ఆంజనేయ స్వామి ఉపాలయానికి శుక్రవారం



నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధనలక్ష్మి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకము, తామర పువ్వులతో అమ్మ వారికి ధనలక్ష్మి యాగం, కుంకుమ పూజ అనంతరం లక్కి డ్రా తీసి ముగ్గురు మాతలకు చీరలు ఇచ్చారు. అలాగే గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో శివ పురాణ ప్రవచనం నాల్గవ రోజు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర్ శర్మ శివ పురాణం గురించి ఆసక్తికరంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఫౌండరి చైర్మెన్ వడ్లగట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ఆలయ ప్రెసిడెంట్ ముత్యాల రామ లింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోద్నాల శ్రీనివాస్, చెల్లం స్వరూప, మహేందర్, సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి,తావుట్ రాంచంద్రం, ఉటూరి కళ్యాణి, ఉటూరి హరీష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ధర్మకర్తలు వొద్నాల లత, భారతాల గీత, సభ్యులు జయ శ్రీ, సుజాత, శ్రీ నిజ, రంగ స్వప్న,పాంపట్టి సులోచన, వనజ, ఉటూరి అర్చన, శైలజ, జంగిలి విజయ, రజిత, ప్రసన్న, హర్షిణి, జమున, భాగ్య లక్ష్మి, తిరుపతి, అర్చకులు గుంటి జగదీశ్వర్, అజయ్ శర్మ, ప్రణయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులకు త్రాగునీటి సౌకర్యానికి చర్యలు తీసుకోవాలి

**- డి ఎఫ్ ఓ రవిప్రసాద్**

**సూర్య జగిత్యాల**

రాబోయే వేసవి కాలంలో అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టి వాటిని సంరక్షించాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవిప్రసాద్ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అఖిలభారత పులుల గణన కార్యక్రమాన్ని డి ఎఫ్ ఓ పరిశీలించారు. శుక్రవారం ఆయన సారంగాపూర్ సెక్షన్, లక్ష్మీదేవి పల్లె బీట్ లలో పర్యటించి అటవీ జంతువుల గణనను పరిశీలించారు. ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్



కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు శాఖాహార జంతువుల సర్వే కొనసాగింది. శుక్ర వారం మొదలైన మాంసాహార జంతువుల సర్వే జనవరి 25 వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్ట్యా అడవిలోని జంతువులకు దాహార్తిని తీర్చేందుకు నీటి సాసర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో అడవిలో నిప్పు చెలరేగకుండా అప్రమత్తంగా ఉండి అడవిని, జంతువులను సంరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, బీట్ ఆఫీసర్లు రవీంద్ర నాయక్, ప్రేమ్ కుమార్, గోపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి పర్యటన

**- ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి 7.20కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం**

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ అధికారులు తెలిపారు. రాయికల్ పట్టణంలో 7.20 కోట్ల నిధుల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు తెలిపారు.రూ 5కోట్ల వ్యయంతో మురికి కాల్వల నిర్మాణం,రూ.50లక్షల వ్యయంతో పార్క్,ఓపెన్ జిమ్, రూ.20లక్షలతో పెద్ద చెరువు రిటర్నింగ్ వాల్, రూ.1 కోటి వ్యయంతో వివిధ కాలనీలలో వీధి దీపాల ఏర్పాటు,రూ.50లక్షలతో అంబేద్కర్ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు డివైడర్,సెంట్రల్ లైటింగ్,మొక్కల పెంపకం పనులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు.అలాగే రూ. 11.20 లక్షలు వడ్డీ లేని రుణాలు మహిళ సంఘాలకు అందజేయనున్నారని వారు తెలిపారు.

## పాఠశాల ప్రారంభోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం కల్లూరు గ్రామంలోని ప్రెస్టేజ్ పార్కు వద్ద గల నలంద ఇంటర్నేషనల్ సిబీఎస్‌సి,కరికులం డే రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవం వసంత పంచమి పురస్కరించుకుని



ప్రత్యేక పూజలతో పాఠశాల యజమాన్యం పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలకు బిజెపి నియోజక వర్గ ఇన్చార్జ్ సురభి నవీన్ పాల్గొన్నారు.యజమాన్యానికి అభినందనలు తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బిజెపి బిజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో అర్చకుల నిరసన

**- ఆలయ ఈవో వైఖరిపై అర్చకులు అగ్రహం**

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వైఖరిపై ఆలయ ముందు ఆలయ



అర్చకులు నిరసనకు దిగారు. శుక్రవారం ఓ రాజకీయ పార్టీకి చెందిన పలువురు నాయకులు అంజన్న దర్శనానికి మూకుమ్మడిగా ఆలయంలోకి చొచ్చుకొని రావడంతో అది గమనించిన ఆలయ ఈవో ఆలయ అర్చకులను మందలించినట్లు సమాచారం. దీంతో ఆలయ అర్చకులకు ఈవోకు మధ్య వాగ్వాదం నెలకొంది. నిరసనకు దిగిన ఆలయ అర్చకులు ఆరోపణ ఇలా ఉన్నాయి. ఆలయ అర్చకులను జిల్లా స్థాయి అధికారులను ఈవో దుర్భాషలు ఆడుతున్నట్లు ఆరోపించారు. ఆయన వ్యవహార శైలి వల్ల ఆలయ అధికారులకు, ఆలయ అర్చకులకు మధ్య సమన్వయ లోపం ఏర్పడినట్లు తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన నుండి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న ఆలయ ఈవో పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అర్చకులు కోరారు. ఆలయ అర్చకుల నిరసనలతో ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్పందించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో జగిత్యాల తహశీల్దార్ చౌరస్తా వద్ద శుక్రవా



రం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా అధ్యక్షులు సామాజిక సమరసత చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మ, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, పిహెచ్పి కోశాధికారి మామిడాల రాములు, బొందుకూరి శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, ఆర్.ఎస్.ఎస్ వీరన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, పెండెం గంగాధర్, చిలుక రాజన్న, కేఆర్ కృష్ణ, హైదరాబాద్ గాజోజు సంతోష్ కుమార్, సిరిపురం గంగారం, రాపర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**

వసంత పంచమి సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు 21 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఖాజా అజీమ్



నోట్ బుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించాలని. ఇష్టంతో చదివితే మంచి ర్యాంకును సాధించవచ్చు అని అన్నారు. విద్యార్థులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు సభ్యులు గుంటుక ప్రకాష్, శ్రీనివాస్, నందు, నజీమ్, ప్రవీణ్, విజయ్, రంజిత్, అలీం, సమీర్, గోపాల్, జాకీర్, అబ్బు, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాబు కార్డ్ కలిగిన కూలీలందరికీ పని కల్పించాలి

**- జిల్లా డిఆర్డిఏ రఘువరన్**

**సూర్య పెగడపల్లి**



జాబ్ కార్డు కలియున్న కూలీలందరికీ తప్పనిసరిగా పని కల్పించాలని జగిత్యాల జిల్లా డిఆర్డిఏ పిడి రఘు వరన్ పేర్కొన్నారు. మండలంలోని బతకపల్లి, దోమలకుంట, ఆరవెల్లి గ్రామాల్లో శుక్రవారం గొర్రెల, పశువుల షెడ్లు నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, కాంటూరు కందకాలు పలు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ రఘు వరన్ మాట్లాడుతూ గ్రామం లో ఉపాధి హామీ జాబుకార్డు కలిగిన కూలీ లందరికీ పని కల్పించాలని, పనికి తగ్గ వేతనం ఇప్పించాలని అన్నారు. వచ్చే వేసవికాలం దృష్ట్యా నర్సరీలో మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు పల్లె ప్రకృతి వనాలు పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు ముంజ మహేశ్వరి మధుకర్, బండారి మణెమ్మ శ్రీనివాస్ ఉప్పలంచ భవాని లక్ష్మణ్, ఏపీఓ అనిల్, పంచాయతీ కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, అనిత మహేష్, టిఏలు నాని, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

**సూర్య మల్లాపూర్**

వసంత పంచమిని పురస్కరించుకొని మండలంలోని ముత్యంపేట్, గుండంపెల్లి, కుస్తాపూర్ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. విద్యార్థులకు పలకలు, నోట్బుక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తేలు నరేష్, దప్పుల పద్మ నర్సయ్య, జెల్ల రాజేశ్వర్, అంగన్ వాడీ టీచర్లు శ్రీలత, లక్ష్మి, కృష్ణవేణి, రాధ, రాధ, అనిత, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 24 జనవరి 2026


# గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్ద బొంకూర్  మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతన సర్పంచ్‌లు 5 రోజుల పాటు అందించిన శిక్షణలోని అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో సుపరిపాలన అందించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్‌లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్‌లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.





పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే సర్పంచ్ కర్తవ్యం కాదని,గ్రామ పరిపాలన సరిగ్గా ఉండేలా సర్పంచ్ నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు సరిగ్గా వెలిగేలా చూడటంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంటే 20 నుంచి 30 సంవత్సరాల పాటు సర్పంచ్ పదవిలో మనం కొనసాగుతామని ఎమ్మెల్యే తెలిపారు. చివరి ప్రాంతాలకు మిషన్ భగీరథ క్రింద త్రాగు నీరు సరిగ్గా అందని పక్షంలో అవసరమైన ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరి సహకారం ఉంటుందని అన్నారు. సర్పంచ్ ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మనకు ఉన్న హక్కులు బాధ్యతలు గురించి తెలుసుకొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మనం సురక్షితంగా డ్రైవ్ చేద్దాం

**- ఇతరులను కూడా సురక్షితంగా డ్రైవ్ చేయమని చెబుదాం - అప్పుడే రహదారి ప్రమాదాలను నివారించిన వారమవుతాం**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**

ప్రయాణం మొదలుపెట్టిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరెందుకు ప్రతి ఒక్కరూ సురక్షితంగా వారి వాహనాలను రహదారి భద్రతా నియమాలకు అనుగుణంగా నడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. ఈ మేరకు శుక్రవారం రోడ్డు భద్రతే లక్ష్యంగా ఇక్కడి ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో “అరైవ్-అలైవ్” రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఉద్యోగులకు, యువతకు, ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై తీసిన షార్ట్ ఫిలిమ్స్, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటి దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,ఎన్టీపీసీ అధికారులు కలిసి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం



“అరైవ్-అలైవ్” వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసులు ఎంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. మనం సురక్షితంగా వాహనాన్ని నడపడంతో పాటు ఇతరులు కూడా సురక్షితంగా వారి వాహనాలు నడపాలని చెపితేనే రహదారి ప్రమాదాలను నివారించిన వారమవుతామని చెప్పుకొచ్చారు. మనం రహదారి నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్ సేఫ్టీ పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాటిని ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని చెప్పారు. ఇది తాను బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ “నేను తప్పు చేయను-ఎదుటివారిని తప్పు చేయనివ్వను” అనే భావనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన, కుటుంబాలపై పడుతున్న ప్రభావం గురించి ప్రజలకు వివరించి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ విద్యార్థులకు పలుకలు, నోటు పుస్తకాలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞాన దేవత సరస్వతి ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో, నైతిక విలువల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంత పంచమి విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం, సృజనాత్మకత, సానుకూల ఆలోచనలకు ప్రతీక అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగితే భవిష్యత్?లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగు తారని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, బిజెపి నాయకులు మచ్చగిరి రాము,జంగపల్లి అజయ్, సిద్దిపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వసంత పంచమిని ఆనందంగా జరుపుకున్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకల్వలలో తెలంగాణ ఎన్నికల సంఘం సూచనల మేరకు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రతి ఎన్నికల్లో అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇటువంటి ఒత్తిడిలకు గురికాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని అన్నారు.కులం,జాతి, మతం,భాష, వర్గ భేదాలను వీడి స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.  విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బి.మురళి,డాక్టర్ ఏ. నారాయణ,అధ్యాపకులు డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, డాక్టర్ తిరుపతి, సునీత, అంజయ్య, సునీత అధ్యా పకేతర సిబ్బంది మంజీర్ జఫ్రి, వేణు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 7 డివిజన్లలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**- నాయకుల పిలుపు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17వ డివిజన్‌లో బీజేపీ నాయకులు ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 8వ కాలనీ పరిధిలోని 7 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు ఎస్.కె. పాషా, పొట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, అంకం కుమార్, పొట్ల శశాంక్, ఆరెంద ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రాల్లో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలిగేడు గ్రామ పాఠశాలలో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితంలో వెలుగులు నింపే శక్తి అని పేర్కొంటూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ యాకన్న, రెవెన్యూ సిబ్బంది,ఆర్ జయ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ పల్లె ప్రతిమ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు ఎం.ఈశ్వరి, ఉపాధ్యాయుడు బి.సతీష్, ఇన్స్ట్రక్టర్ బి.రేఖ, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులకు వైద్య పరీక్షలు

## - ఐఎంఏ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ - ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తిపరమైన బాధ్యతలు, మానసిక ఒత్తిడి ఎదుర్కొనే న్యాయవాదులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమాజ సేవలో వైద్యుల పాత్ర కీలకమని, ఐఎంఏ చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్ శిబిరాన్ని సందర్శించి వైద్యులను అభినందించారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, ఆఫ్తాల్మాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన నిపుణులు సేవలందించారు. 300 మందికి పైగా న్యాయవాదులకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, కంటి, ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించారు. మహిళా న్యాయవాదులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. నాగరాజు, కార్యదర్శి కే. అరుణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం శిబిరం నిర్వహించిన ఐఎంఏ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఏ. శైలజ, కార్యదర్శి డాక్టర్ ఎన్. మహేష్ బాబు, ట్రెజరర్ డాక్టర్ వి. నీలిమ, వైద్యులు డాక్టర్ టి. సురేష్, డాక్టర్ రాజేశ్, డాక్టర్ చట్ల శ్రీధర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ అనుదీప్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ తత్విక, డాక్టర్ నీలిమ, డాక్టర్ మానస, డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అంగళ్ళ నిర్వహణతో అదనపు ఆదాయం

## - మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**సూర్య-మానకొండూర్**



వార సంత (అంగడి)ల నిర్వహణతో గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండలం రంగపేట గ్రామంలోని సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటు సమీపంలో శుక్రవారం పశువుల వారసంతను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చే మార్గాలను అన్వేషించాలని, సర్పంచులు వారసంతల నిర్వహణపై దృష్టి సాధించాలని ఆయన కోరారు. చుట్టుపక్కల పశువుల వారసంతలు లేనందున ప్రతి శుక్రవారం రంగ పేటలో నిర్వహించే అంగడి పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. వారసంతలో పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ల క్రయవిక్రయాలు జరుపుకోవడానికి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వార సంతల వల్ల అమ్మకం, కొనుగోలుదారులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వారసంతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వరలక్ష్మి, ఎంపీవో ఎస్ సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,సర్పంచులు కొత్త రాంరెడ్డి, పెంచాల కిషన్ రావు, బొట్ల కిషన్,తోట శ్రీనివాస్,పాకాల వందనం,ఎడ్ల సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,బోళ్ల మురళీధర్,సాయిరి దేవయ్య,మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్,బక్కారెడ్డి, మర్రి కుమార్, మర్రి కొమురయ్య, కత్తెర్ల లక్ష్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్ వాసుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని 21 డివిజన్‌ని దత్తత తీసుకొని సుందర డివిజన్‌గా అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల అన్నారు. కరీంనగర్లోని 21డివిజన్లో గల శ్రీ విజయ దుర్గ కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో డివిజన్లో ఎంతో అభివృద్ధి చేశామని..ఎక్కడ చూసినా మట్టి కనపడకుండా సిసి రోడ్లు నిర్మాణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నగరంలో ఎక్కడ చూసినా అద్భుతమైన రోడ్లు కనిపిస్తాయన్నారు. అభివృద్ధి చేసింది..చేసేది.. కూడా బీఆర్ఎస్ పార్టీయే అనీ..మూడేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో 21వ డివిజన్ అభ్యర్థిగా చల్ల హరిశంకర్ గెలిపించాలని.. మీరు గెలిపించబోయే అభ్యర్థి మేయర్ అవుతారన్నారు. ఈ డివిజన్‌ను దత్తత తీసుకుంటానని.. కరీంనగర్ నగరంలోనే అత్యంత సుందరమైన డివిజన్గా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనిలో కొంతమంది వ్యక్తులు రోడ్డు నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి... సాధారణ నిధులతో ఆ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట బీఆర్ఎస్ పార్టీ 21 వ డివిజన్ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, డివిజన్ నాయకులు రాజేందర్, సుధీర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా "వసంత పంచమి" వేడుకలు..

**సూర్య రామడుగు**

వసంత పంచమి వేడుకను పురస్కరించుకొని రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట లోని శ్రీప్రగతి అక్షర ఆల్ఫోర్స్ రామడుగు మండల కేంద్రంలో సరస్వతి విన్నర్స్ బ్రిలియంట్ పాఠశాలల్లో వసంత పంచమి సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య చిన్నారులకు నూతన అడ్మిషన్స్ తీసుకొని అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు అన్నదానం రాధాకృష్ణ మినుకుల మునిందర్ ఊట్కూరి నరేందర్ రెడ్డి ఉప్పు శ్రీనివాస్ పంజాల జగన్ మోహన్ గౌడ్ తోట కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య సారంగాపూర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి గుడిలోవసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసంతో పాటుగా పలకలు, నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ దాతలు నడిమెట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులు, దాతలు యుగంధర్ చుక్క అంజి ,గ్రామ సర్పంచ్ చేకుట అరుణ శేఖర్ యాదవ్, కోండ్ర రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, శేఖర్,శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్,గోవర్ధన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు...

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని 25వ డివిజన్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పలక, బలపం, స్నాక్స్ అందించారు. ఈ సందర్భంగా కటకం లోకేష్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం చిన్నారులపై ఉండాలని, జ్ఞానం, విద్యను, మేధో శక్తిని ప్రసాదించాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నట్లు చెప్పారు.

## కోట పబ్లిక్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ (రేకుర్తి)లోని కోట పబ్లిక్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పసిడి వర్ణాల అలంకరణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించు కుంది. కోట విద్యాసంస్థల చైర్మన్ డా.డి. అంజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, చదువుతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక, నైతిక విలువలు పెంపొందించడమే కోట విద్యా సంస్థల లక్ష్యమన్నారు. వసంత పంచమి విద్య, జ్ఞానానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భక్తిగీతాలు, నృత్యాలు ప్రదర్శించగా, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## వేణుగోపాలస్వామి ఆలయ భూములు సర్వే...

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని షాపురం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూముల సర్వేను మండల సర్వేయర్ శుక్రవారం కొలతలు వేసి సర్వే చేపట్టారు. ఆలయానికి సంబంధించిన భూములను కొంతమంది కబ్జా చేసుకోవడంపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండల సర్వేయర్ సిబ్బందితో వచ్చి గ్రామ సర్పంచ్ ఎండి మోయిస్ ఉప సర్పంచ్ పెందోట రాజు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి కొలతలు వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎండి మోయిజ్ ఉప సర్పంచ్ పెందోట రాజు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



స్వాతంత్ర పోరాట యోధుడు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ మాట్లాడుతూ ఓ దేశ స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ నెలకొల్పి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పు తిప్పలు పెట్టాడని అన్నారు. ఈ దేశం కోసం మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి... మీకు స్వాతంత్రం ఇస్తాను... అని నేతాజీ చెప్పారని అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ, రాజేష్, సాత్విక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలి - కలెక్టర్ పమేలా సత్పతి
## - కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్వో, ఏఆర్‌లకు శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పొరపాట్లకు తావివ్వకుండా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని కరీంనగర్ నగరపాలిక, హుజురాబాద్, చొప్పదండి , జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీఓటీ, ఆర్వో, ఏఆర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకమన్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పరిశీలిస్తూ.. ఏఆర్‌లు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ క్రాస్ చెక్ చేసుకుంటూ సమస్యలు తలెత్తకుండా ముందు చూపుతో వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని చేసే విధానం వివరించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలవేళ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.ఆర్వో క్యాప్లు, ఏఆర్‌లు తమ విధులను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్లోనీ ఎస్టీ కాలనీ వాసులు నేడు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆధ్వర్యంలో చింతకుంటలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం వారి చేతుల మీదుగా జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డివిజన్లో వారి కమ్యూనిటీ హాల్ అసంపూర్తి నిర్మాణంతో ఉందని, దానినీ పూర్తి చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి ఇస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దాంతోపాటు చింతకుంటలో జరిగే ఉత్సవానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని చెప్పగా వెంటనే విద్యుత్ శాఖ ఎస్ఈ కి ఫోన్ చేసి సంబంధించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. దాంతో పాటు రానున్న రోజుల్లో జాతర సమయంలో మంచినీటికి ఇబ్బంది జరగకుండా బోర్ వేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, ఎస్టీ కాలనీవాసులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ ఎ.ఎన్.సి.లలో ఘనంగా వసంతపంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్**



ఈ ఉదయం వసంత పంచమి వేడుకలను ముగించుకోని కోరా జాన్సన్,ఎ.ఎన్.సి పాటశాలలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రెడ్డి, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్ రెడ్డి విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయ బ్రుంధం కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం పాటశాల యాజమాన్యం కొత్తగా వచ్చిన పిల్లలకి పలకలు పెన్నులు మిటాయిలు పంచిపెట్టి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరశీ డైరెక్టర్లు హరికృష్ణ, సంతోషరెడ్డి మాట్లాడుతు అమ్మవారి పుట్టినరోజున విద్యార్థులు పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవతరగతిలోకి అడుగు పెడుతున్నందుకు శుభకాంక్షలు తేలియచేసారు. కార్యక్రమానికి విచ్చేసినా తల్లి తండ్రులకి అభినందనలు తెలియచేసి కొత్తగా చేరిన విద్యార్థులకి అమ్మవారి ఆశీస్సులు జ్ఞానం యెల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారి శ్లోకాలు నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి దగ్గర కొత్త పుస్తకాలు పెన్నులు పెట్టుకొని అమ్మవారి కృపకి పాత్రులయ్యారు.

## బ్రహ్మోత్సవాల మొదటి రోజు అధ్యయనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మార్కెట్ రోడ్డు శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు అధ్యయనోత్సవంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి దర్శనం చేసుకొని స్వామి వారి సేవలో తరించాలని కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్థానిక నాయకులు దన్నా సింగ్,రజితా రెడ్డి,ముక్క భాస్కర్,ముత్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం దేశ ప్రజల కోసం పోరాడిన నేతాజీ

**- డా. మేడిపల్లి సత్యం**

**సూర్య కరీంనగర్**



నగరంలోని సుభాష్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం హాజరై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరే కంగా సాయుధ పోరాటాన్ని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించిన నేతాజీ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడని, ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన 29 మందికి పది లక్షల విలువైన చెక్కులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమాలతో పాటు అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడి ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని అన్నారు.గతంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన బిఆర?స్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పని చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో అందరినీ అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని అన్నారు.

## ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరాలు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ముసబ్ అహ్మద్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా సయ్యద్ ముసబ్ అహ్మద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంత కాలం కమిషనర్‌గా పని చేసిన కే.సమ్మయ్య హైదరాబాద్‌కు బదిలీ కాగా నల్గొండలో పని చేసే గ్రేడ్-I కమిషనర్ హుజురాబాద్ కు బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం ఆయన పాత కమిషనర్ సమ్మయ్య నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్‌కు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.

## వీణవంకలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి (శ్రీ పంచమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో శ్రీ సరస్వతీ మాత హోమం, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 18 మంది చిన్నారులకు వేద మంత్రాల సాక్షిగా అక్షరాభ్యాసం చేయించి విద్యాబుద్ధులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనిత క్లబ్ వారు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అక్షరాభ్యాసం చేసుకున్న చిన్నారులకు ఉచితంగా పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అల్లెంకి రమేష్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ రామిడి విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సుమారు 60 మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. భక్తిమయ వాతావరణంలో జరిగిన ఈ వేడుక విద్యాసంవత్సరానికి శుభసూచకంగా నిలిచింది.

## అల్ఫోర్స్" విద్యా సంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక వావిలాలపల్లిలోని కేంద్ర కార్యాలయంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సరస్వతి మాత పూజలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి మాత ఆరాధన ద్వారా విద్య, వివేకం, విజయం సిద్ధిస్తాయని తెలిపారు.వేద బ్రాహ్మణుల సమక్షంలో అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, పుష్పాలంకరణ చేసి సరస్వతి హోమం నిర్వహించారు. విద్యార్థులకు కలాల పంపిణీ చేసి శ్లోకాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రజలంతా మా కుటుంబమే

## - కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ ప్రజలంతా తమ కుటుంబ సభ్యులేనని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం 35వ డివిజన్‌లో బీజేపీ నుంచి దుగ్గ మహేందర్ నిహారిక కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారిని రాజేందర్ రావు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.



అనంతరం మాట్లాడుతూ బీఆర?స్, బీజేపీలకు ఓటు వేస్తే వృథానేనని, ప్రజల వెన్నంటే ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆరస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధి నిర్లక్ష్యం పాలైందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మౌలిక వసతులు, సంక్షేమం సాధ్యమని అన్నారు. కాపువాడతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని, భవిష్యత్తులో కాపువాడ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్, ఆకుల ఉదయ్, మున్నూరు కాపు సంఘం నాయకులు, కాంగ్రెస్ నేతలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తుల పంపిణీ...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలోని వడ్డెర కాలనీలోని అంగన్వాడి స్కూల్లో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు దుస్తుల పంపిణీ అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్, అంగన్వాడి టీచర్ పులి సుమలత,గ్రామ ఉప సర్పంచ్ అబ్బనవేని లావణ్య , మహిళా సంఘం అధ్యక్షులు బోదాస్ విజయ , గ్రామ కార్యదర్శి వెన్నెల, టీచర్ సౌజన్య ,ఆశ వర్కర్, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ సరస్వతీదేవికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్ వొ శ్రీలత మాట్లాడుతూ.. విద్యతోనే ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో వసంతపంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.వసంత పంచమి ని పురస్కరించుకుని వేదపండితులచే సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడింది. అలాగే విద్యార్థులు పసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 188 మెడల్స్ వితరణ...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల విజేతల కోసం ఆర్మీ జవాన్ గంగావత్ శ్రీకాంత్ 188 మెడల్సును విరాళంగా అందజేశారు. సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఎస్సై లక్ష్మన్, ఉప సర్పంచ్ నరేష్ చేతుల మీదుగా హెచ్ ఎం శ్రీనివాస్ కు మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లేశం, వార్డు సభ్యులుజ్ సంజీవ్ నవీన్, భగవంతుము, పిట్ల నాగరాజు ,తిరుపతి, గోరెమియ, తదితరులు పాల్గొన్నారు.



## బల్దియా ఎన్నికల్లో టీఆర్పీ సత్తా

### - కత్తెర గుర్తుతో పోటీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ తన సత్తాను చాటుతుందని, కరీంనగర్ కార్పొరేషన్?తో పాటు హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీల్లో పోటీ చేస్తామని తెలిపారు. బల్దియా ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి జిల్లాలో పనిచేస్తున్నామని చెప్పారు. కత్తెర గుర్తు కోసం పోటీ చేయదలచిన ఆశావాహులు పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర?స్ పార్టీల అభ్యర్థులను ఓడించి టీఆర్పీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై సన్మానించిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోనీ స్థానిక ఎస్సై వేముల లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన వీర్నపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సామల్ల దేవరాజ్ వారితోపాటు వీర్నపల్లి బీఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజ్ కలిశారు.

## ఘనంగా పరాక్రమ్ దివాస్ వేడుకలు

**సూర్య కరీంనగర్**




యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ తీగలగుట్టపల్లి వారి అద్వర్యం లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి జయంతి ని పురస్కరించుకుని పరాక్రమ్ దివాస్ నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సామాజిక కార్యకర్త గుర్రం వెంకటేష్ గారు విచ్చేసి యువతను ఉద్దేశించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు యువతకు మార్గదర్శి,నాకు రక్తాన్ని ఇవ్వండి,నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని దేశ ప్రజలను కోరి స్వాతంత్ర్య ఆకాంక్ష లను లేపి అడుక్కుంటే వచ్చేటి స్వాతంత్ర్యం వద్దు బ్రిటీష్ బలగాలకు లొంగకుండా పోరాడి సాధించే స్వరాజ్యమే ముద్దని దేశ ప్రజలకు సందేశం ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ నాయకులు తొర్తి శ్రీనివాస్,గసికంటి అజయ్,చిగిరి రవీందర్,క్రాంతి, కోటి,విద్యార్థులు,యువజన సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కవి, ఉద్యమకారుడు కొత్త అనిల్ కుమార్ చేరిక

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఉద్యమ సందర్భం నుంచి పునర్నిర్మాణ దశ వరకు గత ఇరవై ఒక్క సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడు, సాహితీవేత్త, కవి-రచయిత కొత్త అనిల్ కుమార్ ఈరోజు కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ఆవశ్యకతను సాహిత్య రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు స్తంభంకాడి గోపి, సాయిల్ల శ్రీనివాస్, కొత్త అరవింద్, పరకాల చంద్రశేఖర్‌లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మున్సిపల్ కమిషనర్‌గా కే సంపత్ బాధ్యతలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ మునిసిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా కె సంపత్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. గత కమిషనర్ అన్వేష్ బదిలీ కాగా, నూతన కమిషనర్ గా కె సంపత్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు ఉద్యోగులు, సిబ్బంది తెలిపారు.

## మేడారం జాతరకు గవర్నర్ ను ఆహ్వానించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి:**



శుక్రవారం లోక్ భవన్‌లో జరిగిన భేటీలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మేడారంలో జరగనున్న సమ్మక్క సారలక్క జాతరకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు.



## కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్**

కట్టారంపూర్, కరీంనగర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో విద్య, విజ్ఞానం, కళలకు అధిష్టాన దేవత అయిన శ్రీ సరస్వతి దేవిని స్మరించుకుంటూ వసంత పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, మానసిక వికాసం, శుభఫలితాల కోసం ప్రత్యేకంగా సరస్వతి హోమం నిర్వహించారు. అలాగే చిన్నారులకు విద్యాభ్యాసానికి తొలి అడుగుగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా, చిన్నారులు తమ తొలి అక్షరాలను రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను విద్యతో మేళవించి సమగ్ర విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్ – అర్చన, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనగా, కార్యక్రమం ప్రసాద వినియోగంతో భక్తి వాతావరణంలో ఆనందంగా ముగిసింది.

## అడవుల్లో కొనసాగుతున్న అటవీ జంతువుల గణన

**సూర్య,రాయికల్**

మండలంలోని వీరపూర్,వస్తాపూర్,బోర్నపల్లి,దావన్ పల్లి,నార్త్ గడ్డి గూడెం గ్రామాల్లో అటవీ జంతువుల గణనను శుక్రవారం అటవీ శాఖ అధికారులు జరిపారు.ఈ సందర్భంగా అటవీ బీట్ అధికారులు మాట్లాడుతూ మొదట మూడు రోజులు శాఖహార జంతువుల గణనను పూర్తి చేసుకుని, మాంసాహార జంతువుల గణనను సిబ్బందితో కలిసి నిర్వహించామని తెలిపారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లి జంతువులు వాటికి అందించే మొక్కలు చెట్ల వివరాలు సేకరించామని వివరించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ అధికారులు రమణ రెడ్డి,ఎండి పాషా,సంధ్య,లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న 65 మంది విద్యార్థులలో డ్రా పద్ధతిన ఒక్కరిని ఎంపిక చేసిన హన్సా శ్రీ (సబ్బితం) కి ఒక సంవత్సరం పాటు ఉచిత విద్య అందిస్తామని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## - జీఎంలు సుంకర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిఎంలు సుంకర మధుసూదన్(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఎ) లు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో శుక్రవారం జీఎం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ లో ప్రాజెక్ట్ ఆఫీస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆఫీస్, మేనేజర్ ఆఫీస్, విశ్రాంతి గది ఒకేచోట నిర్మించడం, ఓసీపీ-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ కు నూతన గ్రేడర్లను కొనుగోలు చేయడం, ఆర్జీ-



3, ఏ.పి.ఏ ఏరియాలలో స్క్రాప్ యార్డ్ లను ఏర్పాటు చేసి త్వరితగతిన టెండర్లు పిలిచి స్క్రాప్ ను డిస్పోజల్ చేయడం, ఓసీపీ -1 సైట్ ఆఫీస్ నుంచి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వరకు గల రోడ్డు ను మరమ్మత్తు చేయడం, ఓసీపీ-1 సైలో నుండి ప్రాజెక్ట్ ఆఫీస్ వరకు రోడ్డును వెడల్పు చేసి డివైడర్లు ఏర్పాటు చేయడం, ఉపరితల గనులలో ఓవర్ మెన్, ఫోర్ మెన్, క్యాటగిరి టెక్నీషియన్ ఖాళీలను భర్తీ చేయడం, సి-2, టి-2 క్వార్టర్ల వెనకాల గల మురుగు కాలువలు పునర్నిర్మాణం చేయడం, సెంటినరీ కాలనీలోని జోన్ -1, 2, 3 లలో పార్కులను ఏర్పాటు చేయడం, ఆర్.జి-3, ఎపిఎ ఏరియాలలోని అన్ని విభాగాలలో పర్సనల్ ఫైల్స్, రికార్డులు భద్రపరచడం కోసం లాకర్లను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా నందు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం, లాంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, విజయ రాఘవ, ఏరియా ఇంజనీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జిఎంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి పాంటింగ్, జె.రాజశేఖర్, ఐఇడి డిజిఎం బి.టి.మురళీ కృష్ణ, సివిల్ డిజిఎం బి.రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రవి చరణ్, సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మెనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

## - అదనపు కలెక్టర్ రాజాగౌడ్

**సూర్య, గొల్లపల్లి**

విద్యార్థులకీ వడ్డించే మెనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సదుపాయాల నాణ్యత తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్ శుక్రవారం తనిఖీ చేశారు. కెజిబివీ పాఠశాల సందర్శనలో విద్యార్థుల విద్యా పురోగతి, బోధన విధానం, హాజరు శాతం, రిమిడియల్ క్లాసుల నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వంటగదిని పరిశీలించి మెను, నిల్వ వస్తువులు, వంటసిబ్బంది పనితీరుపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. హాస్టల్ గదులు, నీటి సదుపాయం, శుభ్రత, ఆరోగ్య నిర్వహణ వంటి అంశాలపై తగిన సూచనలు అందించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ విద్య



పురోగతి, పాఠశాల సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని గురువులు మరియు తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని మీరు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని ఇందిరమ్మ నిర్మాణ పనులను అధికారులు పరిశీలించి పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, టైమ్?లైన్?లపై ఆరా తీశారు. పూర్తి కావస్తున్న నిర్మాణాలు నాణ్యంగా ఉండాలిలనీ అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పనుల ఆలస్యంపై కారణాలు తెలుసుకొని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సమ్మక్క--సారక్క గద్దెలను పరిశీలించి భక్తులకు అవసరమైన సౌకర్యాలు, ట్రాఫిక్, తాగునీటి ఏర్పాట్లు, పారిశుధ్య అంశాలపై స్థానిక అధికారులతో చర్చించారు. రానున్న కాలంలో భక్తుల రద్దీ పెరగనుందని అందుకు కావాల్సిన ముందస్తు చర్యలు క్షేత్ర స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రానజ) పరిశీలించి వైద్య సేవలు, రోగుల రిజిస్టర్, ప్రసూతి సేవలు, టీకాలు, మందుల లభ్యత వంటి అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. టీకా కేంద్రం, స్టోర్ రూమ్, శానిటేషన్, పరిసరాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎంపిడివో రవీందర్ రావు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ

## - సామాజిక కార్యకర్త వేణు గోపాల్

**సూర్య, హుజురాబాద్:**

రహదారి పై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అప్పుడే మనకు ప్రాణాలకు రక్షణ కలుగుతుందని సామాజికవేత్త నలుబాల వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రోడ్డు భద్రత నియమాల పై ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాల నివారణ జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి భద్రత నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగిందని, దీనికి కారణం ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు భద్రతా నియమాలు పాటించకపోవడమేనని, చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రాణానికి ప్రమాదంగా



మారుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలిసేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. తద్వారా ప్రజల్లో రోడ్డు భద్రత పట్ల చైతన్యం పెరుగుతుందని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాటి వల్ల అనేక ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. ప్రభుత్వం భద్రతా మాసోత్సవాలను జరుపుకుంటుందని, విస్తృతంగా వాటిని ప్రచారం చేయడమే కాకుండా కింది స్థాయి వరకు ప్రచారాలు అందే విధంగా ప్రయత్నించాలని అన్నారు. తమతో పాటు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాద రహిత సమాజాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు చందుపట్ల జనార్ధన్, ఖాళీదు హుస్సేన్, వీరస్వామి, భారత ప్రభాకర్, సందేల వెంకన్న, సాగర్, పెద్దిప్యాట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ దోరిశెట్టి మల్లేశం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతీ దేవి ని పూజించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దోరిశెట్టి మల్లేశం,ఉపాద్యాయులు కల్పన,రేఖ,సమత,మానస, కావ్య, స్రవంతి, రాణి,సంధ్య, వినయ లత,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అన్ని మునిసిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగరవేస్తాం

## - ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా

**సూర్య కోరుట్ల**



రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని అన్ని మునిసిపాలిటీల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. కోరుట్ల పట్టణంలో డాక్టర్ అనూప్ రావు గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగిత్యాల, రాయికల్, కోరుట్ల, మెట్పల్లి మునిసిపాలిటీల్లో బీజేపీ విజయడంకా మోగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు బీజేపీ వైపే నిలుస్తున్నారని, అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన అల్లాడి ప్రవీణ్, మచ్చ శేఖర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రేగుంట మహేంద్రలు బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎంపీ ధర్మపురి అరవింద్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం జగిత్యాల జిల్లా రాజకీయ పరిస్థితులపై స్పందించిన ఎంపీ అరవింద్, జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలు ప్రజలను, పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో, అలాగే ఎల్. రమణ ఏ పార్టీకి చెందినవారో కూడా స్పష్టత లేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి పార్టీ కోసం, పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకుడని ప్రశంసించిన ఆయన, అలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ మానసికంగా క్షోభకు గురిచేయడం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**సూర్య పెగడపల్లి**



జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, ఏడు మోటలపల్లి గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తాసిల్దార్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, రాజ్యాంగంలో ఓటు హక్కు ప్రధానమని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవా లన్నారు. డిటి లాస్య శ్రీ, ఆర్ ఐలు శ్రీనివాస్, జమున సర్పంచులు ఓరుగల అరుణ శ్రీనివాస్, మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ జ్యోత్స్న-అరుణ్ ఉప సర్పంచ్ జక్కుల నరేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే పిల్లలకు దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి ఆధ్వర్యంలో సర్పంచిని వార్డ్ మెంబర్లను పలువురిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ నాగరాణి, నాగరాణి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఐసిడిఎస్ సూపర్వైజర్, పిట్ల నాగరాజు, కుమార్, భగవంతము, నవీన్ ,తిరుపతి, గోరేమియా, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పెండింగ్ సమస్యలు పరిష్కకరించాలని వినతి

**సూర్,రాయికల్**

రాయికల్ పట్టణంలో గత అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కకరించాలని కోరుతూ రాయికల్ యువజన సంఘాల నాయకులు తహసీల్దార్ నాగార్జున కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ అగ్నిమాపక కేంద్రం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మినీ స్టేడియం,హైదర బాద్,బొంబాయి బస్సు ల పునరుద్ధరణ,పూర్తీ సౌకర్యాలు కలిగిన బస్సు స్టేషన్, అంగడి బజార్ లో బస్ సెల్దర్ వంటి సమస్యలు గత అనేక సంవత్సరాలుగా ఎద్దండి భూమారెడ్డి,తురగ శ్రీధర్ రెడ్డి,సర్గీయ జర్నలిస్ట్ ముంజ ధర్మపురి గౌడ్ జర్నలిస్ట్,ప్రజా సంఘాల నాయకులు ఉద్యమించినప్పటికిని స్పందన కరువైనదన్నారు.గత అనేక సంవత్సరాలు ప్రజల



సమస్యలు పరిష్కారంకు నోచుకోకుండా ఉన్నాయన్నారు.అగ్నిమాపక కేంద్రం లేక అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు భారీగా ప్రజలు నష్ట పోతున్నారని,డిగ్రీ విద్యా అందుబాటులో లేక చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యా అందడం లేక చదువు మధ్యలోనే మానేస్తున్నారని అన్నారు.అలాగే దాదాపు మండలం నుండి యాభై శాతంకు పైగా విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరా బాద్ నగరంలో ఉన్నారని,వారి రాకపోకల నిమిత్తం హైదరాబాద్ బస్సు అత్యవసరం అని,ముంబై లాంటి నగరంలో ఆస్తులు,చుట్టరికాలు వివిధ పనులకోసం తరుచుగా వెళ్లి వస్తుంటారని,కాగ తక్షణమే ఇట్టి రెండు నగరాల బస్సులు పునరుద్ధరించాలని కోరారు.పూర్తీ సౌకర్యాలతో బస్సు స్టేషన్ ను,అంగడి బజార్ లో బస్సు సెల్దార్ నిర్మాణం చేయాలని, రెండు కోట్ల రూపాయల పది లక్షల రూపాయలు నిధులు రాగ సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అసంపూర్తి నిర్మాణం గానే ఉందని,ఇట్టి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు దువ్వాక రావిన్,దివాకర్,సాజిద్,ఫాజిల్, నరేష్,వేణు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం గల విద్యార్థులకే అపార ఉద్యోగ అవకాశాలు

### - డాక్టర్ శంకర్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



నైపుణ్యం గల విద్యార్థులకే అపార ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ శంకర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐఎంఎల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్, ఈఈఈ జూనియర్ విద్యార్థుల ఫ్రెషర్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు పరిపూర్ణ వ్యక్తిత్వమును పొందాలన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యంలో విద్యార్థి అలవర్చుకోవాలని అన్నారు. ఏఐఎంఎల్ ఇప్పుడు బహుళ ప్రయోజనకారిగా ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు దాదాపు 100 మంది నాలుగవ సంవత్సరము విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలక్ట్రికల్ వెహికల్స్ తో పాటు సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో కూడా అవకాశాలు వస్తాయని అన్నారు. కళాశాలలో ట్రైనింగ్, ప్లేస్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను బోధిస్తున్నారని అన్నారు. పరిశ్రమలకు కావలసిన నైపుణ్యములను చదువుతున్నప్పుడే నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, సమన్వయకర్తలు రవి, సుభద్ర, రాజేష్, డీన్ డాక్టర్ కే. ప్రవీణ్ కుమార్ రావు, డాక్టర్ మేజర్ కె. రవీంద్ర బాబు, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ కే. మధులత, డాక్టర్ ఎంవి సతీష్, కుమార్ పాల్గొన్నారు.

## వీణవంకలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### - ఓటు హక్కుపై విద్యార్థుల భారీ ర్యాలీ

**సూర్య, వీణవంక**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని వీణవంక తహశీల్దార్ రాజమల్లు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు విద్యార్థులు, అధికారులు కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ?ర్యాలీ, ప్రతిజ్ఞ ?ముఖ్య కూడళ్లలో ఓటు ప్రాముఖ్యత పై నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీ, అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ?"మతం, కులం, వర్గం, భాష, ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిర్భయంగా ఓటు వేస్తామని" అందరూ కలిసి ప్రతిజ్ఞ పూనారు. ఈ సందర్భంగా ?తహశీల్దార్ రాజమల్లు మాట్లాడుతూ యువత ముఖ్యంగా కొత్త ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవడంలో ముందుండాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో నైతిక విలువలతో కూడిన ఓటింగ్ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, ఆర్?ఐ రవీందర్, హెచ్?ఎం పులి అశోక్ రెడ్డి, వివిధ కళాశాలల అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

### - డిజిటల్ బోధన దిశగా అడుగులు

**సూర్య, వీణవంక**



విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజి రెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండేలా చూస్తూ, వారు చదువు పై ఏకాగ్రత పెట్టేలా పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచించారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యా శాఖ నుండి ల్యాబ్ మెటీరియల్ కోసం రూ. 50 వేలు, అలాగే డిజిటల్ బోధన కోసం రెండు ఐఎఫ్పి ప్యానల్స్, రెండు ఐడిపి ప్యానల్స్ మంజూరైనట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో డిజిటల్ విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని, మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కళాశాలలో చేరాలని కోరారు.?ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థి ముషరాఫ్ తండ్రి మహమ్మద్ ఖాదర్?ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, సుమలత, కల్పన, జైపాల్ రెడ్డి, రవీందర్, కరుణ, స్వప్న, శోభన్ బాబు, బోధనేతర సిబ్బంది ఎండి. జమీల్, రాజశేఖర్, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలి తీవ్రతతో గుండెపోటు ప్రమాదం అధికం

### - అవగాహన సదస్సులో మెడికవర్ వైద్యులు

**సూర్య కోరుట్ల**

చలి తీవ్రత పెరిగే సమయంలో రక్తం చిక్కబడటం, నరాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరిగి గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని మెడికవర్ వైద్యులు హెచ్చరించారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఇస్తా హోటల్లో చలికాలంలో వచ్చే గుండె సంబంధిత వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూౌ మిగతా సీజన్లతో పోలిస్తే చలికాలంలో నీరు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడుతుందని, ఆస్తమా, పొగతాగడం వల్ల ఊపిరితిత్తుల మార్గాలు మూసుకుపోవడం, మద్యం సేవించడం కారణంగా గుండెపై అదనపు ఒత్తిడి ఏర్పడుతుం దన్నారు. దీనివల్ల గుండెకు తగినంత ఆక్సిజన్ అందక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా గుండె వ్యాధిగ్రస్తులు తీవ్రమైన చలిలో అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని సూచించారు. అలాగే షుగర్, కిడ్నీ, బీపీ, క్యాన్సర్, టీబీ వంటి దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడే వారు మరింత జాగ్రత్తలు పాటించాలని, తగిన ంత నీరు తాగుతూ, తేలికపాటి వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, అనెస్థీషియా విభాగం హెడ్ డాక్టర్ వినయ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల అభివృద్ధికి సహకరించాలి

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు అధ్యాపకులతో సహకరించాలని హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో సమావేశం జరిగిశీది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం తాము తీసుకునే చర్యలకు సహకారం అందించాలని అన్నారు. కళాశాలకు ప్రతిరోజు పిల్లలు వచ్చే విధంగా జాగ్రత్త వహించాలని, వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి పిల్లలను ప్రతిరోజు కళాశాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేత

**సూర్య, వేములవాడ:**



వేములవాడ మార్కెట్ యార్డ్ లో సిరిసిల్ల జిల్లాకు సంబందించిన సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వేములవాడ డివిజన్ రైతులకు అందజేశారు. బాటరీ స్ప్రేయర్స్ 1706, పవర్ స్ప్రేయర్స్ 396, రోటవేటర్స్ 82, కల్టీవేటర్స్: 98,పవర్ వీడర్లు 8, బ్రష్ కటర్స్ 25, పవర్ టిల్లర్స్ 17, స్ట్రా బెలర్స్19, మొత్తం 2369 లకు 183.72 లక్షలతో యంత్ర పరికరాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు వేములవాడ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ మేడం గరిమా అగర్వాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి అఫ్జాల్ బేగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వేములవాడ, మండల వ్యవ సాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి..

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సుభాష్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు. అలాగే సుభాష్ చంద్రబోస్ విగ్రహం మెట్లు లేకుండా అసంపూర్తిగా ఉందని తమ వంతుగా సహాయం చేస్తానని సర్పంచ్ ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జ్యోత్స్న-అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ జక్కుల నరేష్, ఎస్సై వేముల లక్ష్మణ్, పిట్ల నాగరాజు, సెస్ డైరెక్టర్ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్ శ్రీనివాస్,రాజు, లింబయ్య, మాజీ ఉపసర్పంచ్ రవి, రవి, కుమార్ ,గోరేమియా, భూక్య తండా సర్పంచ్ శ్రీకాంత్, బంజేరు గ్రామ ఉపసర్పంచ్ అనిల్ , వార్డ్ మెంబర్లు భగవంతము, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రూ: 56 లక్షల 6,496 విలువ గల చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడేపల్లి సత్యం మండల కేంద్రంలో శుక్రవారం అందజేశారు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 30 మంది లబ్ధిదారులకు రూ..851000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి సర్పంచులు దారం ఆదిరెడ్డి బల్మూరి పాపారావు గుర్రం విజయ్ కుమార్ గాతం అంజయ్య జంగిలి హనుమంతు కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్ నేరెళ్ల సతీష్ కటికం వినయ్ ముత్యాల నరసింహారెడ్డి దిండు ప్రవీణ్ కుమార్ తాళ్ల హరినాథ్ శ్రీకోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నేను మొదటినుండి సిరి మంతున్నే.. జగిత్యాల ప్రజలందరి కి తెలుసు.

**- ప్రతి వార్డులో కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులు. - పట్టణంలో అన్ని వార్డుల్లో అత్యధిక మెజారిటీతో గెలిచా.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగిత్యాల కు అత్యధిక నిధులు సాధించి ప్రతి వార్డులో కోటి రూపాయలకు పైగా నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని, శరవేగంగా పూర్తి చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 3,4వార్డులలో 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులను శుక్రవారం అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ 12 రోజుల తరవాత ముఖ్యమంత్రి ని కలిసి జగిత్యాల అభివృద్ధికి వినతి పత్రాన్ని అందజేయటం జరిగిందనీ గుర్తు చేశారు.జగిత్యాల పట్టణ మౌలిక సదుపాయాలు ,పారిశుధ్యం రోడ్ల వెడల్పు కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నానని, యావర్ రోడ్డు విస్తరణ తన ముఖ్య ధ్యేయం అన్నారు.ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దనీ,పట్టణంలో అన్ని వార్డుల్లో తనకు మెజార్టీ వచ్చిందనీ, జగిత్యాల అభివృద్ధి చేసి



వారి రుణం తీర్చుకుంటా నన్నారు.

ప్రతి వార్డులో 1 కోటి పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని,జగిత్యాల లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ ఎమ్మెల్యే తెలిపారు. తనపై కొందరు కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనీ సమాజ సేవ తో రాజకీయాలకు వచ్చానని,విస్తృతంగా సేవ చేయటానికి రాజకీయాల్లో ఉంటానన్నారు.రాయికల్ పట్టణంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శనివారం 7కోట్ల 20 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. బీట్ బజార్ మార్కెట్ విషయంలోసీనియర్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు.ధరూర్, చల్గల్ బైపాస్ రోడ్డు వేసి రైల్వే గేట్ పెట్టడం తో 10 ఏండ్లు నిరుపయోగంగా ఉందనీ, తన కృషి తో ఎమ్మెల్సీ కవిత సహకారం తో ఉపయోగంలోకి వచ్చిరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పరిస్తితి చెప్పాల్సిన పని లేదనీ, ఇలా అనేకం ఉన్నాయనీ విమర్శించారు.బీట్ బజార్ కాంట్రాక్టర్ కు ఇప్పటి వరకు 9కోట్ల బకాయిలు ఉన్నాయనీ,కాంట్రాక్టర్ లు పని చేసే స్థితిలో లేరనీ, తన కుటుంబం మొదట నుండి ఆర్థిక పరిస్థితి జగిత్యాల ప్రజలు అందరికీ తెలుసనీ విమర్శించే నాయకులు తెలిసిన కాంట్రాక్టర్ ద్వారా టెండర్ వేయించాలనీ, ప్రజల పక్షాన పనులు పూర్తి చేయించాలని కోరుతున్న అని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు క్యాదసు నవీన్, రంగు మహేష్, ఈశ్వర్, మతీన్, ప్రసాద్ గౌడ్, రాములు, అశోక్, ఎ ఈ అనిల్, వర్క్ ఇన్స్పెక్టర్ ఉదయ్, పట్టణ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఘనంగా శ్రీ పంచమి వేడుకలు

**సూర్య,రాయికల్**



వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీ పంచమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.విద్య,సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జ్యోతిష్య జ్ఞానరత్న బ్రహ్మశ్రీ మునిగోటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహి ంచారు. అనంతరం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే, మాతల చే కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం జరిపి,చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సంస్కా రాలు, సంప్రదాయాలు,ఆధ్యాత్మిక విలువలతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాలని,అలాంటి లక్ష్యంతోనే ప్రగతి ఉన్నత పాఠశాల ప్రతి సంవత్స రం శ్రీ పంచమి వేడుకలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో జ్ఞానదీప్తిని వెలిగిస్తో ందని అన్నారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే కొత్తగా చేరారో వాళ్లకు ఫ్రీ అడ్మిషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో శుక్రవారం రోజున వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అలాగే నూతనంగా ప్రారంభించబోయే విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో లింగంపేట గ్రామంలోని మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి పాఠశాలలో చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మల్యాల ప్రతిభ విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లికి వేద బ్రాహ్మణుల వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వచ్చే విద్యా సంవత్సరంలో విద్యను ఆరంభించే పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత ఉపాధ్యాయ బృందం స్థానిక నవత విద్యాలయం కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఉపాధ్యాయ బృందం,విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ యజమాన్యం, మహోదయ స్కూల్ కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ,వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ సద్గుణ చారి, ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ గంగాధర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడి ఆత్మహత్య

**సూర్య ఎండపల్లి**



పురుగుల మందు సేవించి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని గుల్లకోట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం చందు (16) అనారోగ్యంతో బాధపడుతున్నాడని అదే సమయంలో ఈ నెల 29 న జీవితంపై విరక్తి చెంది సామాజిక మాధ్యమ వేదికగా పురుగుల మందు సేవించాడని, విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం 00.20 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై మృతుని తల్లి పొన్నం లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు

## మున్సిపల్ కమీషనర్‌గా భాద్యతలు స్వీకరించిన నాగరాజు

**సూర్య, రాయికల్**



మున్సిపల్ ఎన్నికలలో భాగంగా, మున్సిపల్ కమీషనర్ల బదిలిలో భాగంగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా కీర్తి నాగరాజు శు క్రవారం పదవి బాధ్యతలు భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ వెంకటి ఆధ్వర్యంలో సిబ్బంది నూతన కమిషనర్ కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాన్ని అందించి సన్మానించారు. కాగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ యూత్ వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నీవు రక్తం ఇస్తే నేను స్వాతంత్రం ఇస్తాను" అనే నినాదం తో యువతలో అగ్ని రగిలించిన నేతాజీ స్ఫూర్తి నేటి తరానికి కూడా అంతే ప్రాసంగికమని పేర్కొన్నారు. యువత దేశం కోసం ఆలోచించే మనస్తత్వాన్ని అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధన కోసం ఆయుధపోరాటానికైనా సిద్ధపడిన నేతాజీ ధైర్యం, దేశభక్తి తరతరాలకు మార్గదర్శకమని అన్నారు.సగర సంఘం అధ్యక్షుడు రేవల్లి శంకర్ మాట్లాడుతూ, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా భారతీయుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నేతాజీ స్వయంకృషి, త్యాగాల ప్రతీకగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా సుభాష్ యూత్ సభ్యులు నేతాజీ ఆశయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ యూత్ మాజీ అధ్యక్షులు గట్టు సతీష్ గౌడ్, కౌజుల రాజు, కాటిపెల్లి సుమన్, ధోనికేన అఖిల్, ఆసం శ్రీనివాస్, పెండ్యాల రాజ్ కుమార్, కోలేటి శ్రీనివాస్, యూసఫ్ లల్లు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

**- సర్పంచ్ తొగరు శ్రీనివాస్**

**సూర్య జూలపల్లి**

మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయితిలో శుక్రవారం సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొదటి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామసభలో ప్రజలు భాగస్వామ్యమై పాలకవర్గానికి సహకరించాలని కోరారు.గ్రామంలోని సమస్యలపై చర్చించారు. గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ దేవసేన ఆదేశాల మేరకు పుడ్చబడిన డ్రైనేజీలను తిరిగి వాడుకలోకి తేవడానికి,మంచి నీటి బావుల చుట్టూ కంచె ఏర్పాటు,అతర్గత రోడ్ల మరమ్మత్తులు చేయడానికి,కారోబార్ నియమకానికి,బస్టాండు నుండి ఎస్సి కాలనీ వరకు డ్రైనేజి నిర్మాణం చేయడానికి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి తీగల సతీష్ ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య ,వార్డు సభ్యులు తీగల అశోక్,పెసరు లచ్చయ్య,బైర మల్లమ్మ,షహీన్ బేగం, కళ్ళేపెల్లి పోచాలు,కళ్ళేపెల్లి స్వామి, కళ్ళేపెల్లి మహేందర్, గ్రామస్తులు బుర్ర మహేష్, రంగు రాజ్ కుమార్, నల్లల నరేష్ ,అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్ కాంతయ్య, కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హాల్ యాజమాన్యం బంపర్ ఆఫర్.

**- లక్కీడ్రా లో గెలుపొందితే పెండ్లిజంటకు సింగపూర్ ట్రిప్ ఆఫర్.**

**- ఫంక్షన్ హాల్ బంపర్ ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలన్న గుర్రం మురళి గౌడ్.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ యజమాన్యం....ఫంక్షన్ హాల్ గుర్రం మురళి గౌడ్ తమ ఫంక్షన్ హాల్లో పెళ్లి చేసుకునే నూతన వదువరులకు కనివిని ఎరుగని రీతిలో ఎక్కడ లేని విధంగా బంపర్ ఆఫర్ 2026వ నూతన సంవత్సర,సంక్రాంతి, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్కీ డ్రా ద్వారా గెలుపొందిన నూతన వధూవరులకు సింగపూర్ ట్రిప్ ను ఆఫర్ చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన విశాలమైన స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని అంగులతో శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ను నిర్మించారు.అతి తక్కువ బడ్జెట్లో వివాహాలకు తమ ఫంక్షన్ హాల్ ను అందిస్తూనే కొత్తగా పెళ్లి చేసుకునే నూతన జంటలకు సింగపూర్ ట్రిప్ ను అందిస్తున్నారు.ఫంక్షన్ హాల్ లో వివాహం అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో ఫంక్షన్ హాల్ యజమాన్యం వంద కైయిన్స్ ను ఒక డబ్బాలో వేస్తారు. పెళ్లి కుమారుడు కుమార్తె ముందే చెప్పిన లక్కీ నెంబర్ కైన్ ను తీసినట్లైతే వారు సింగపూర్ ట్రిప్ కు అర్హులవుతారు.ఇంత మంచి అవకాశాన్ని కరీంనగర్ జిల్లా ప్రజలు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హాల్ యజమాని గుర్రం మురళి గౌడ్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యుల తో పాటు 20 మంది కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని , పేద ప్రజల అభ్యున్నతికి నిత్యం కృషి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితమై కాంగ్రెస్ పార్టీలో చేరామని ఉపసర్పంచ్ అక్కనపెల్లి శేఖర్ అన్నారు. ప్రభుత్వ విప్ సహకారంతో మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరాజు,కొమ్ము బాబు నాయకులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగ హబ్‌గా జగిత్యాల

## - విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం - విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటా

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, జగిత్యాల విద్యా వైద్య రంగ హబ్‌గా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలలో నాబార్డ్ నిధులు 80 లక్షలతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల కల్పనకు శుక్రవారం ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా కళాశాలలో నీటి సమస్య ఉందని,పరిష్కారానికి జియెలాజికల్ అధికారి సహకారం తో బోర్ వేసి నీటి వసతికి శాశ్వత పరిష్కారం చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రహరీ ఎత్తు పెంచడం తో విద్యార్థినులకు భద్రత,మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాయికల్ లో కస్తూర్బా మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు మంజూరు,బీర్ పూర్ లో నూతన కస్తూర్బా పాఠశాల ఏర్పాటుతో విద్య కు అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జూనియర్ కళాశాల జగిత్యాల నీట్ శిక్షణకు ఎంపిక అవడం అభినందనీయమని ప్రశంసించారు.నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి విద్యార్థులు వారి కలను సాకారం చేసుకోవాలనీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము, ఎం ఈ ఓ చంద్రకల, ప్రిన్సిపాల్ కవిత, డి ఈ సత్యనారాయణ, ఎ ఈ ధనుంజయ్, అమర్నాథ్ రెడ్డి,గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,గట్టు సతీష్, గోలి శ్రీనివాస్,చెట్పల్లి సుధాకర్,జంబర్తి రాజ్ కుమార్, పవన్, క్యాదసు నాగయ్యా,వార్డు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, తిమ్మాపూర్**



కులాలు, మతాలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యులు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు.పేదరికం లేదా సామాజిక నేపథ్యం విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డుకాకూడదని, ప్రతి బిడ్డకు సమానమైన విద్యావకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా విధానాన్ని తీసుకురావడమే తమ ధ్యేయమని తెలిపారు.తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యాదవులపల్లిలోని ప్రభుత్వం 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, విద్యార్థులందరూ ఒకే చోట కలిసి నాణ్యమైన విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సమీకృత ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తుంది అన్నారు.గతంలో కుల, మత ప్రాతిపదికన వేర్వేరుగా గురుకులాలు ఏర్పాటు చేశారని, తద్వారా విద్యార్థుల మధ్య విభజన వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను వ్యవసాయ శాఖ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మానకొండూర్,శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు మంజూరైన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను రైతులకు అందించామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం తిమ్మాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం- రహదారి భద్రత పాటించాలి

## - రవాణా అధికారి కంచి వేణు

**సూర్య, జమ్మికుంట**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట లారీ అసోసియేషన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలని సూచించారు రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడమే రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం. అందుచేత వాహనాదారులు యాజమాన్యంలో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని తెలియజేశారు. వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్లే వాహన డ్రైవరు దారి ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించవద్దని కదులుతున్న వాహనం ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి. ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలి. క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం, తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరం, రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లకే కాదు కుండా పాదాచారుల కూడా వర్తిస్తాయని సూచించారు ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ డ్రైవర్లు క్లీనర్లు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల శుక్రవారం మాతృ వృక్షం, వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకొని, ప్రతి జీవరాశిని గౌరవిస్తూ వాటిని కాపాడాలని తెలిపారు. వృక్షాలను సంరక్షించినట్లైతే బావి తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. మానవ మనుగడకు కారణమైన వృక్ష ,జంతు జాతులను సంరక్షిస్తూ ప్రకృతిని కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న రావి చెట్టును మాతృ చెట్టుగా ప్రకటించారు. విద్యార్థులచే పుడమి తల్లి పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో అతిథిగా జగిత్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్.ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఆడెపు శ్రీనివాస్, గోవర్ధన్, సురేందర్, శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యాసంస్థల్లో వసంత పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో వసంత పంచమి వేడుకలను ఉపాధ్యాయులు, పిల్లలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతి కటాక్షం ఉండడం వల్ల పిల్లలకు మంచి చదువులు వస్తాయని, పట్టుదలతో చదివి గొప్పవారు కావాలని పలు ఉపాధ్యాయులు పిల్లలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్లు వి.వెంకటేశ్వర్లు, బి.రాజ్ కుమార్, డి.కోటేశ్వర్ యాదవ్, పి.సతీష్, పి.కిరణ్ కుమార్, ఏం.నారాయణ రెడ్డి, ఎం.ప్రసాద్, పి. రవీందర్ రెడ్డి, ఎ. మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలకు బిజెపి సిద్ధం

**సూర్య జమ్మికుంట**



రాబోయే మున్సిపల్ ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉన్నారని బిజెపి నాయకులు స్పష్టం చేశారు.జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన వినాయక గార్డెన్స్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశం ఏర్పాటు చేశారు, దీనికి ముఖ్య అతిథిగా జాతీయ కిసాన్ మోర్చ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి హాజరై మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలకు బిజెపి అగ్రనాయకత్వం సిద్ధంగా ఉందని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మోడీ గారి నాయకత్వంలో బిజెపి జెండా జమ్మికుంట మున్సిపాలిటీ పై ఎగురవేయాలని పిలుపునిచ్చారు, పన్నెండు సంవత్సరాల మోడీ పాలనలో అవినీతి రహిత పాలన అందిస్తూ, ప్రతి నెలా రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తూ పేద, మధ్యతరగతి ఆకలి తీర్చుతున్నారని, డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లను కేంద్రం నిధులతోనే ఇస్తున్నారని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 36 కోట్ల రూపాయలను, జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో యువతను క్రీడాకారులు గా తయారు చేయడానికి 6.5 కోట్ల రూపాయలను కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఇచ్చారని తెలిపారు, రానున్న జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అవకాశం ఇస్తే అధికంగా కేంద్ర నిధులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణలో ముందు ఉంచుతామని, ఇంటి పన్నులు తగ్గిస్తామని తెలిపారు, ఈకార్యక్రమంలో పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు, 30 వార్డుల ఎన్నికల ఇంచార్జీలు, వార్డు కన్వీనర్, కో కన్వీనర్లు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

**సూర్య మల్లాపూర్**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనుమల వెంకటేష్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైందని తెలుపుతూ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేల్పుల సురేష్, బిఎల్‌వొ సంధ్య, పద్మావతి, ఆశ కార్యకర్తలు జమున రాణి, శారద, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య మల్లాపూర్**



నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను మండలంలోని రేగుంట గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తీట్ల లహరి మాట్లాడుతూ.. స్వతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనిర్వచనీయమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణవేని నందిని, పంచాయతీ కార్యదర్శి వినిత, జిపివొ రాములు, కారోబర్ సుధాకర్, నాయకులు రాజేష్, మల్లేష్, రాజేషం, రాజన్న, నరెష్, సుదర్శన్, బషీర్, రాజు, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పొరపాటు... ప్రాణాలకు ముప్పు

**- ఆర్డీఓ రమేష్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

వాహనాలను నడిపేటప్పుడు వాహనదారులు చేసే చిన్న పొరపాటుతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు. ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ గాని హెల్మెట్ గాని ధరించకపోవడం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మన ప్రాణ రక్షణ కోసం రోడ్డు భద్రత నియమాలను




పాటించాలని అన్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ యువకులు వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతతో ఉండాలని, సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాపాయం కలుగుతుందని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు తెలుసుకోవడమే కాకుండా పాటించడం కూడా అవసరమని, లేని పక్షంలో కేసులు అవుతాయని అన్నారు. తప్పనిసరిగా వాహనం నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ తదితర కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు నష్టపోయిన సంఘటనలు మనం అనేకం చూస్తున్నామని, అందువల్ల యువత తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. ఈ సందర్భంగా సురక్షిత ప్రయాణం రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు స్క్రీన్ పై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు స్వాతి, తిరుపతి, వివేక్ లతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య కార్యవర్గాన్ని సిఐ సన్మానించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య, గంభీరావుపేట**



మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

**- ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో...**

మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. వసంత పంచమి పవిత్ర పర్వదినం అని జ్ఞానం విద్యా కళలకు ప్రతీక అయిన సరస్వతి దేవిని ఈ రోజున పూజించడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాణినికేతన్ హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట వాణినికేతన్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి కటాక్షంతో విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి. ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, శమీమా, స్వాతిల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ సూచన మేరకు వైద్యాధికారి స్నేహ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు టిబి పేషెంట్లకు పంపిణీ చేశారు.ఇందులో భాగంగా 24 మందికి టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్య సహకారంతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడతకు చెక్...

**- అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్...**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో కోతుల బెడదను నివారించడం కోసం ఒక వినూత్న ప్రయత్నం చేసిన గర్జనపల్లి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అనుకున్నదే అదనుగా యూట్యూబ్ సమాచారం సేకరించి ఆన్లైన్ ద్వారా దాదాపు 3000/- విలువైన గొరిల్లా డ్రెస్ సూట్ ను కొనుగోలు చేసి గ్రామ సర్పంచ్కు రాకేశ్ గౌడ్ అందజేశారు . రాకేష్ గౌడ్ మాట్లాడుతూ..రోజు కోతులు బెడద ఎక్కువైతుందని దాన్ని గుర్తించి గొప్ప మనసుతో ముందుకు దాత గజ్జెల ప్రశాంత్ అభినందించారు. ఈ డ్రెస్ కోడ్ ను ప్రతి రోజు మా గ్రామ సిబ్బందికి వేసి వీధుల వెంట తిప్పి కోతుల్ని తరిమి వేస్తామని ఈ రోజు కూడా బస్టాండ్, ప్రభుత్వ పాఠశాల, శ్మశాన వాటికలో కోతుల్ని తరిమినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గజ్జెల శ్రీనివాస, ఇసంపల్లి అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, న్యాత వినోద్, మల్యాల జ్యోతి భా పూలే, చికోటీ బాలకిషన్, గజ్జెల శంకర్, మనోజ్ మల్టీపర్పస్ వర్కర్లు నర్సయ్య, సతీష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కక్షసాధింపు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నోటీసులు ఇవ్వడం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.శుక్రవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే రాజకీయ డ్రామా నడుస్తోందని,ఇది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.ఎన్ని నోటీసులు, కేసులు పెట్టినా కేటీఆర్ ను ఏమీ చేయలేరని ప్రజల విశ్వాసం పొందిన నాయకుడని స్పష్టం చేశారు. కేటీఆర్ ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్, ఎస్.కె అప్రోచ్ ఆరెల్లి వినయ్ కుమార్ వినయ్ వంశీ నవీన్ రాజు,శ్రీకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీయాన్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన సింగరి సమత వెంకటేశ్ కుమారుడు శ్రీయాన్ పుట్టినరోజు సందర్భంగా కొండగట్టులోని లిటిల్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లు,భోజనాలు ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ చిన్నారులు శ్రీయాన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సట్ట. సుధీర్, మినుకుల సిద్దార్థ,సింగరి శాన్విశ్రీ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ యూత్ ఫెస్టివల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



నేతాజీ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం,దేశభక్తి, త్యాగాలను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్విదర్ రావు, కరస్పాండెంట్ జగన్మోహన్ రావు,ప్రిన్సిపాల్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత ఆశయాలను నిర్దేశించుకొని సాధించే దిశగా ముందుకు సాగాలని,విద్యార్థులు లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేస్తు విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి ఇష్టపడుతూ చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జూపల్లి పద్మాదేవి,అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఐ అభ్యర్థులు

**సూర్య, వేములవాడ**



వేములవాడ బ్రిడ్జి వద్ద సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కడారి రాములు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు.కాంగ్రెస్ అలవెన్స్ లో భాగంగా రాష్ట్ర పిలుపు మేరకు పొత్తు లేనివాడలో పూర్తిస్థాయిలో అభ్యర్థులు బరిలో ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి సిపిఐ జిల్లా దేవరాజ్, నెంబర్ రాజు, బట్టు రఘు, పెంట రాజేష్, మల్లేశం, విక్రమ్, కడారి మల్లేశం, తదితరి నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్ఫ్ జవాన్ బానోత్ సరితను సన్మానించిన సర్పంచ్

**సూర్య రుద్రంగి 03**



రుద్రంగి మండలం బడితండా గ్రామానికి చెందిన బానోత్ సరిత సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఫ్) జవాన్ ఎంపిక కావడంతో గ్రామపంచాయతీ సర్పంచ్, నాయకులు శుక్రవారం సరితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బానోత్ సరిత సాధించిన విజయం గిరిజనులకు, గిరిజన యువతులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గిరిజన తండాకు చెందిన యువతి బానోత్ సరిత దేశసేవలో అడుగుపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆమే సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య జవహర్లాల్, వీడీసీ చైర్మన్ మధన్, ఉపసర్పంచ్లు సరోజ వినోద్, తిరుపతినాయక్, నాయకులు లోక, తిరుపతి, అంబర్సింగ్, హరిదాస్, గజన్, లింబ, రాంచందర్, ధూప, ఇందల్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరిమడ్లలో కాంగ్రెస్‌లో చేరికలు

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ ఉపసర్పంచ్ అక్కెనపల్లి శేఖర్‌తో పాటు వార్డు సభ్యులు భాస్కర్, రాజేందర్, రమేష్, బీఎస్పీ శంకర్, గోవర్ధన్, సతీష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఉపసర్పంచ్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.